సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
బుధవారం 05 మార్చి 2025 : పేజీలు 8

# లింగనిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరం..!

### ఆడ బిడ్డలనురక్షిద్దాం

### తొట్టిగారిపల్లి హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ వినయ్ కుమార్




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని తోటి గారి పల్లె మెడికల్ ఆఫీసర్ వినయ్ కుమార్ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టి గారి పల్లి నందు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ వల్ల ఆడ శిశువులను నిర్ధాక్షణ్యంగా బలి తీసుకుంటున్నారని అలా లింగ నిర్ధారణ చేసే సెంటర్‌లపై ప్రత్యేక దృష్టి సారించి రిఆడబిడ్డల మరణాలను అరికట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మార్చి 3వ తేదీ మిగతా 2పేజీలో

రైతుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం 4లో

ఆశాలకు వేతనాలు పెంచాలి 6లో

అక్రమ కట్టడాలు నిలిపివేయాలి 8లో

భూ వివాదంలో పరస్పర దాడులు 3లో

# నాడు అక్రమం .. నేడు అంతా ఒకే..!






**బ్లాక్ లిస్ట్ వెంచర్లలో జోరుగా వ్యాపారాలు**

**నాటి అక్రమాలన్నీ నేడు సక్రమం అంటున్న టీడీపీ నేతలు**

**కార్పొరేషన్ - రెవెన్యూ- రిజిస్ట్రేషన్ అధికారులతో ఒప్పందం**

**చేతులు మారిన రూ. కోట్ల ముడుపులు**

**అనుమతులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణ.. నిబంధనలకు విరుద్ధం.. ఫిర్యాదులు.. ఇలా ఏదో ఒక కారణంతో కడప నగరంలోని 93 వెంచర్లను కడప కార్పొరేషన్ అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టారు. మరో 35 వెంచర్లు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) కూడా అదే బాటలో నడిచింది. దీంతో ఈ వెంచర్లకు సంబంధించిన రూ. కోట్ల లావాదేవీలు.. నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. దీని ప్రభావము రియల్ ఎస్టేట్ వ్యాపార, కార్మిక వర్గాలపై స్పష్టంగా కనిపించింది. ఇదంతా మూడు నెలల క్రితం మాట. అయితే నగరంలోని ఓ ప్రజాప్రతినిధికి, రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బందికి, రెవిన్యూ అధికారులకు అందాల్సిన వాటాలు అందడంతో అక్రమం కాస్త.. సక్రమమైంది. వైసీపీని బూచిగా చూపి కొంతమంది రాజకీయ దళారులు అందినకాడికి దోచుకుంటున్నారు. ముడుపులు ముట్ట చెప్పడంతో అక్రమ వెంచర్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.**

**కడప - మేజర్‌న్యూస్ :** అనుమతులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణ.. నిబంధనలకు విరుద్ధం. ఫిర్యాదులు.. ఇలా ఏదో ఒక కారణంతో కడప నగరంలోని 93 వెంచర్లను కడప కార్పొరేషన్ అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టారు. మరో 35 వెంచర్లు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) కూడా అదే బాటలో నడిచింది. దీంతో ఈ వెంచర్లకు సంబంధించిన రూ. కోట్ల లావాదేవీలు.. నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. దీని ప్రభావము రియల్ ఎస్టేట్ వ్యాపార, కార్మిక వర్గాలపై స్పష్టంగా కనిపించింది. ఇదంతా మూడు నెలల క్రితం మాట. అయితే మిగతా 2పేజీలో

# రోడ్డు ప్రమాదాలు నివారణకు ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం

### జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప - మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రజల ప్రాణ భద్రత కోసం చేపడుతున్న రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ ఇ జి అశోక్ కుమార్, కమిటీ మెంబర్ కన్వీనర్, ఇంచార్జి డిటీసీ కె. ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలని.. సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను కఠినతరం చేయాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవిస్తే సహించేదిలేదని సంబందిత ఇంజ




నీరింగ్, ఎన్ఫోర్స్ మెంట్ అధికారులపై కూడా చర్యలు తప్పవన్నారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో.. 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యాసంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద మిగతా 2పేజీలో

# డస్ట్ బిన్ కాదు - మురుగు కాలువే

### ఎటూ కదలని మురుగునీరు - పట్టించుకోని అధికారులు
### దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు,ప్రజలు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో స్థానిక బాలాజీ స్కూల్ దగ్గర, ఇతర ప్రాంతాలలో, సైడు కాలువల ద్వారా మురుగునీరు బయటకు పంపెదుకు గాను మున్సిపాలిటీ లక్షలాది రూపాయలు వెచ్చించి, అన్ని ప్రాంతాలలో సైడ్ కాలువలు నిర్మించిన విషయం విధితమే. ఈ మురుగు నీటిని ప్రణాళిక బద్ధంగా సైడు కాలువలు నిర్మించారు. కొన్నిచోట్ల మురుగునీరు బయటకు పోతున్న, మరి కొన్నిచోట్ల బయటకు పోయే మార్గం లేకపోవడంతో, నెలలు తరబడి మురుగునీరు నిల్వ ఉండడం వల్ల వాటి నుండి వెలువడే దుర్గంధానికి ప్రజలు ముక్కు మూసుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ఎక్కడో కాదు నగరం నడిబొడ్డున ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదురుగా ప్రధాన కాలువ ఉండగా ఈ కాల్వ ద్వారా మురుగునీరు మిగతా 2పేజీలో



# అన్ని రంగాల్లో బాలికలు ముందుండాలి

**ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి**



రాజుపాళెం, మేజర్‌న్యూస్: సమాజం గర్వించే విధంగా అన్ని రంగాల్లో బాలికలు ముందుండాలని ప్రొద్దుటూరు రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కుమారి అన్నారు మంగళవారం పుణ్యక్షేత్రమైన వెల్లాలలోని బాలికల గురుకుల పాఠశాలలో రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ మహిళలు దేనిలో తీసిపోమంటూ విద్యలో బాగా రాణించి సమాజంలో ఆదర్శంగా నిలవాలన్నారు మంచి భవితకు బాలికలు ఇప్పటినుంచే సంసిద్ధం కావాలన్నారు అందుకు తగినట్లుగా తల్లిదండ్రులు బాలికల విద్య పట్ల ప్రోత్సాహం అందించాలన్నారు లింగ నిర్ధారణను రూపుమాపి ఆడపిల్లలను సంరక్షించాలన్నారు కుటుంబ సంక్షేమంలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషించడం జరుగుతుందన్నారు బాల్య వివాహాలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు అందుకోసం కిషోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయిని బృందం ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి విజయేశ్వరి పాల్గొన్నారు.

# డస్ట్ బిన్ కాదు - మురుగు కాలువే

(మొదటి పేజీ తరువాయి)

బయటకు పంపిందు కాని నిర్మించిన కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండి దోమలకు నిలయంగా మారడమే కాకుండా మురుగు నీటిలో చెత్త పేరుకుపోయి దుర్గం దాని వెదజల్లుతుందంటూ స్థానికులు ఆవేదన చెందుతున్నారు. సైడు కాలువల ద్వారా బయటకు పంపాలని అప్పటి అధికారులు నిర్ణయానికి వచ్చి సైడ్ కాలువలు నిర్మించి చేతులు దులుపుకున్నారు. అప్పటినుండి నేటి వరకు మురుగునీరు బయటకు పోయే మార్గాన్ని చూడకుండా వదిలేయడంతో అధికారులు పని తెలుపే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ సైడ్ కాలువలపై సిమెంట్ బిల్లులు ఏర్పాటు చేయాల్సి ఉంది. వాటి విషయంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహించార నే ఆరోపణలు బాహటంగా వినపడుతున్నాయి. ఎవరైనా ప్రమాదవశాత్తు కాలువలో పడితే ప్రణాళిక కోల్పోయే విధంగా ప్రమాదకరంగా ఉంది. సైడు కాలువలలో చెత్తను తొలగించే విషయంలో కూడా పారిశుధ్య విభాగ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారనడానికి కాలువల్లో ఉన్న చెత్తే అందుకు ఉదాహరణ. పారిశుధ్య నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వహించేది లేదని మున్సిపల్ కమిషనర్ పదేపదే హెచ్చరిస్తున్న క్రింద స్థాయి అధికారులు లెక్క లేని తనంగా విధులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగునీరు విషయంలో తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# లింగనిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరం..!

(మొదటి పేజీ తరువాయి)



నుండి ఈనెల8 తారీకు వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు జరుపుకోవాలని ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఈ వారోత్సవాల్లో మహిళలు ముఖ్యంగా స్త్రీలు మానసికంగా శారీరకంగా ఎటువంటి పోషకాహారము లోపాలు లేకుండా ఆరోగ్యం పైన శ్రద్ధ వహించాలని, అదేవిధంగా దేశంలోనూ రాష్ట్రంలోనూ బాలికల శాతంతగ్గు తున్నందువలన రాష్ట్ర ప్రభుత్వము భారత ప్రభుత్వం వారు బాలికల యొక్క ప్రోత్సాహకాలను గురించి ఆడపిల్లను- రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం, బాల్య వివాహలను అరికట్టాలి, పూర్వస్థకు లింగ నిర్ధారణ జరగకుండా హాస్పటల్ పై నిఘా ఉంచాలని, ఆడపిల్లలను రక్షిస్తాధం ఆడపిల్లను చదివిద్దాం, బాల్య వివాహాలను అరికట్టాలనే నినాదంతో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె పరిధిలో ర్యాలీలు సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ హెల్త్ సూపర్వైజర్ కె. వెంకటమ్మ అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏ.ఎన్.ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాడు అక్రమం.. నేడు అంతా ఓకే!

(మొదటి పేజీ తరువాయి)

నగరంలోని ఓ ప్రజాప్రతినిధికి, రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బందికి, రెవిన్యూ అధికారులకు అందాల్సిన వాటాలు అందడంతో అక్రమం కాస్త.. సక్రమమైంది. వైసీపీని బూచిగా చూపి కొంతమంది రాజకీయ దళారులు అందినకాడికి దోచుకుంటున్నారు. ముడుపులు ముట్ట చెప్పడంతో అక్రమ వెంచర్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. వాస్తవానికి రియల్ ఎస్టేట్ బూమ్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు ధమాల్ అంటుందో అంతు చిక్కదు. గత ప్రభుత్వ హయాంలో జిల్లా వాసి వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఓ మోస్తారు గానే సాగింది. కడప నగర చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగా వెంచర్లు వెలిశాయి. రియల్ వ్యాపారం జోరుగా సాగింది. అయితే గత ఎన్నికల ముందు నుంచి రియల్ ఎస్టేట్ మందగిస్తూ వచ్చి తిరిగి ఇటీవల పుంజుకుంటోంది. అయితే వాస్తవ పరిస్థితులను ఒకసారి గమనిస్తే.. కొంతమంది టీడీపీ నేతలు- రెవెన్యూ - రిజిస్ట్రేషన్ అధికారులు ఇటీవల వెంచర్ల బ్లాక్ లిస్ట్ పేరుతో నాటకాన్ని రక్తి కట్టించి పెద్ద ఎత్తున మామూళ్లను పిండుకున్నారు. వైసీపీ నేతలు సాగించిన అక్రమాలను అడ్డుకుంటున్నామని చెబుతున్న తెలుగుదేశం పార్టీ నేతలు పలు వెంచర్లపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో డ్రామా మొదలైంది. దీనికి నగరపాలక సంస్థ అధికారులు వత్తాసు పలుకుతూ ఆరోపణలు ఉన్న వెంచర్లను గుర్తించి రౌండ్ అప్ చేసి జాబితా రూపొందించినట్లు తెలుస్తోంది. అందులో కడప కార్పొరేషన్ పరిధిలో 93 వెంచర్లు ఉండగా.. మరో 35 కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) పరిధిలో ఉండేవి. ఈ వెంచర్లకు సంబంధించి వ్యాపార వ్యవహారాలు సాగించేందుకు అనుమతి లేదని అధికారులు నోటీసులు జారీ చేశారు. రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతోపాటు కార్పొరేషన్ పరిధిలో నిర్మాణ పనులకు సంబంధించి అనుమతులు ఇవ్వలేదు. దీంతో ఈ వెంచర్ల యజమానులతో పాటు వ్యాపారులు, దళారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండిపోయారు. నెల రోజులుగా వ్యాపారం లేక, కొనేందుకు ఎవరు ముందుకు రాలేదు. బ్లాక్ లిస్టు లో ఉన్న వెంచర్లకు సంబంధించి లావాదేవీలు స్తంభించాయి. ఎందుకు బ్లాక్ లిస్టులో పెట్టారు అనేదానిపై కూడా అధికారులు సరైన వివరణ ఇవ్వలేదు. ఫిర్యాదులు ఉన్నాయని చెప్పి జారుకున్నారు. ప్రధానంగా కడప నగర సమీపంలోని ఆలంఖాన్ పల్లి, వినాయకనగర్, సాయిపేట, బిల్డప్, రామంజనేయ పురం, కృష్ణాపురం, సాక్షి సర్కిల్, పబ్బాపురంతో పాటు పులివెందుల రింగురోడ్డు నుంచి రాయచోటి రింగు రోడ్డు మధ్య, రాయచోటి రింగు రోడ్డు నుంచి సీకేదిన్నె వరకు, రాయచోటి రింగు రోడ్డు నుంచి రిమ్స్ వరకు వందల లేఅవుట్లు వెలిశాయి. ఇందులో బడా నేతలు, వారి కుటుంబీకులు లేఅవుట్లు వేశారు. అదేవిధంగా మినిస్టర్స్ కాలని, ఏ-1 నగర్, వినాయకనగర్, అలంఖాన్ పల్లి, ప్రకాష్ నగర్, రిమ్స్ రోడ్, సాయిప్రతాప్ కాలని, తెలుగుగంగ కాలనీ సమీపంలో లేఔట్ల వెలిశాయి. నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ నిబంధనల ప్రకారం లేఅవుట్ వేయాలంటే 40 అడుగుల రోడ్లు, పది శాతం ఓపెన్ స్పేస్, వాటర్ ట్యాంకు, ఇతర వాటికోసం 3 శాతం స్థలాన్ని కేటాయించాలి. ఇక అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ భూమి అయితే దాన్ని ల్యాండ్ కన్వర్షన్ ద్వారా వ్యవసాయేతర భూమిగా మార్చుకుని మార్చుకుని ఫీజులు చెల్లించాలి. కానీ ఈ నిబంధనలు వెంచర్ల యజమానులు పాటించలేదు. అనుమతులు కూడా తీసుకోకుండానే ఓపెన్ ప్లాట్లు అమ్మకాలు సాగించారు. చాలామంది పేద మధ్యతరగతి ప్రజలు వెంచర్లలో స్థలాలను కొనుగోలు చేశారు. దీర్ఘకాలంగా ఈ వ్యవహారం సాగుతున్న నగర పాలక సంస్థ అధికారం ఏమాత్రం పట్టించుకోలేదు. ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. దీంతో నిబంధనలు పక్కన పెట్టి వ్యాపారులు ఇష్టానుసారంగా స్థలాల అమ్మకాలు సాగించారు.

**భూ అక్రమణులు, కబ్జాలో వాస్తవమే..**

అయితే ఈ వెంచర్ల తో పాటు కొంతమంది వైసీపీ నాయకులు కూడా అక్రమంగా, అనుమతి లేకుండా వెంచర్లు వేశారు. కొంతమంది ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అమ్మకాలు సాగిస్తున్నట్లు కూడా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. స్థానిక ఎమ్మెల్యే మాధవి రెడ్డి ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో కడప వెంచర్లపై ప్రత్యేకంగా విచారణ కమిటీని నియమించారు. ఈ విచారణ కమిటీ కడపలో భూ అక్రమణలు వాస్తవమేనని నిర్ధారించింది. దీనికి తోడు ఇటీవల రెవిన్యూ అధికారుల నిర్వహించిన సర్వేలోనూ భూముల కబ్జా వెల్లడయింది. కడప నగరంలోని 66 సర్వే నెంబర్లలో 320 ఎకరాలు, 203 సర్వే నెంబర్లలో 537 ఎకరాలలో అక్రమంగా ఇళ్ల నిర్మాణం జరిగిందని, ఏడు సర్వే నెంబర్లలో అక్రమంగా వెంచర్లు వేసి 3.80 ఎకరాలు కబ్జా చేశారని రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. అయినా వీటిపై ఎటువంటి చర్యలు లేవు.

**నాడు అక్రమం.. నేడు సక్రమం..**

అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్లు వేయటం, ప్రభుత్వ వంక, వాగు స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతుండటం వంటి పలు కారణాలతో 93 వెంచర్లను అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత నగరానికి చెందిన కొంతమంది టిడిపి నేతలు రంగంలోకి దిగి పెద్ద ఎత్తున ముడుపులు వసూలు చేశారు. వారే నేరుగా ఓ ప్రముఖ టీడీపీ ప్రజాప్రతినిధి పేరు చెప్పి కార్పొరేషన్- రెవెన్యూ- రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ప్రలోభ పెట్టి అక్రమాలను తొక్కి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు సమాచారం. ప్రస్తుతం బ్లాక్ లిస్ట్ వెంచర్లలో కూడా యదేచ్ఛగా వ్యాపార వ్యవహారాలు సాగుతున్నాయి. ప్రస్తుతం వాటిలోని అక్రమాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై కార్పొరేషన్ శాఖ అధికారులను ఆరా తీయగా ఎటువంటి ఫిర్యాదులు లేని వాటి గురించి పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదని తేలిగ్గా కొట్టి పారేస్తున్నారు. వైసీపీ నేతలను బూచిగా చూపిన కొందరు టిడిపి నేతలు అక్రమాలలో వారి బాటలోనే పయనిస్తున్నారు. కడప నగరంలో కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణ ప్రయత్నమే ఇందుకు నిదర్శనం. కాల్వ పరంబోకు స్థలాన్ని కూడా బోగస్ రికార్డులతో ఆక్రమించే ప్రయత్నం చేశారు. కడప నగరంలో ఈ తరహా ఘటనలు గత రెండు నెలలుగా అధికమయ్యాయి. వీటిపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రోడ్డు ప్రమాదాలు నివారణకు ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం

(మొదటి పేజీ తరువాయి)



బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్ల సౌకర్యార్థం అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడం, బస్సులు ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్ జిల్లా సరిహద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. సినిమా థియేటర్లలో.. లఘు చిత్రాల ద్వారా అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కె. ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో, విద్యుత్ శాఖల ఎస్.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల ప్రతినిధులు, కమీటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ న్యూరోసైన్స్ సైకియాట్రీ కాన్ఫరెన్స్‌కు డాక్టర్ లాజర్ వేపరాలలకు ఆహ్వానం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** థాయ్లాండ్‌లోని బ్యాంకాంగ్‌లో ఎపిసిరస్ సైంటిఫికా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8,9 తేదీలో జరగనున్న వరల్డ్ న్యూరోసైన్స్ అండ్ సైకయాట్రి కాన్ఫరెన్స్-2025నకు యోగివేమన విశ్వవిద్యాలయం సైకాలజీ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ వేపరాల లాజర్‌కు సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ నుంచి ఆహ్వానం అందింది. రెండు రోజుల సదస్సులో డాక్టర్ లాజర్ 'డెమోగ్రాఫిక్ వేరియబుల్స్‌కు సంబంధించి కోవిడ్-19 గురై కోలుకున్న వ్యక్తుల క్షేమ, మానసిక ఆందోళన" అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పిస్తారు. రష్యా, ఇండోనేషియా, ఈజిప్ట్, కెనడా ఇంకా పలు ప్రపంచ దేశాల నుంచి హాజ రయ్యే పరిశోధకులతో డాక్టర్ లాజర్ తన పరిశోధన జ్ఞానాన్ని పంచుకుంటారు. అంతర్జాతీయ సదస్సునకు వెళుతున్న డాక్టర్ లాజర్‌ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఫణతి ప్రకాష్ బాబు, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి పద్మ అధ్యాపకులు, స్కాలర్లు అభినందించారు.

## వైవియు బోధన సిబ్బంది క్రికెట్ ఫైనల్ పోటీలు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయ కాలేజ్ డే, ఫౌం డేషన్ డే సందర్భంగా కళాశాల అంతర విభాగ క్రీడా పోటీలలో భాగంగా మంగళవారం జరి గిన బోధన సిబ్బంది క్రికెట్ ఫైనల్ పోటీలను ప్రదానాచార్యులు ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీ కనివిని ఎరుగని విధంగా పోటాపోటీగా ఉత్సాహభరితంగా సాగాయి ఈ పోటీలలో వై వి యు పరీక్షల నియంత్రణ అధికారి ప్రో. కె ఎస్ వి కృష్ణ రావు కెప్టెన్ గా వ్యవహరించిన జట్టు విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది, ద్వితీయ స్థానంలో మాజీ రిజిస్ట్రార్ డి.విజయ రాఘవ ప్రసాద్ కెప్టెన్ గా వ్యవహరించిన జట్టు నిలిచింది. విజేతలను ప్రదానాచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథ రెడ్డి, క్రీడా బోర్డు కార్యదర్శి, వ్యాయామ విద్యా, క్రీడ శాస్త్రాల విభాగాధిపతి డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి విజేతలకు అభినందించారు.

## కుటుంబ పోషణకు కుట్టుమిషన్ ఓ ఆయుధం

### వరికుంట్లలో 80 కుట్టు మిషన్ల పంపిణీ




**కాశినాయన, మేజర్‌న్యూస్:** మండలంలోని మారుమూల గ్రామమైన వరికుంట్ల విచారణలో రోమన్ క్యాథలిక్ మిషన్ విచారణ గురువులు, ఫాదర్ జయరాజ్ ఆధ్వర్యంలో మరియు ఎంపిఎస్ఎస్ఎస్. డైరెక్టర్ వికార్ జనరల్, ఫాదర్ బాలరాజ్, పోరుమామిళ్ల డీన్ జాల, విజయభాస్కర్ ఆధ్వర్యంలో, సుమారు 80 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, చేశారు. ఈ సందర్భంగా ఆయన డీన్ మాట్లాడుతూ, మహిళలు కొండ కష్టం చేసి, కుటుంబాన్ని పోషించుకునేవారు. ఈ గ్రామంలో చదివిన కొంతమంది మహిళలకు, వారి కుమార్తెలకు, కుట్టు నేర్పించాలని దృడసంకల్పంతో, విచారణ గురువులు, జయరాజ్ పట్టు వదలని విక్రమార్కుని వలె, కష్టపడి ఈ విచారణ లోని మూడు గ్రామాలలో కుట్టు టీచర్లను పెట్టి నేర్పించి. మిషన్లు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా విచారణ గురువులకు ప్రత్యేక కృతజ్ఞతలు అందరి తరపున తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, బద్వేల్ విచారణ గురువులు, లక్కినేని ఆరోగ్య రాజ్, చెన్నూరు విచారణ గురువులు విజయ రావు, ఫాదర్ అరుణ్, ,మహిళలు గ్రామ ఉపదేశులు, చిన్నయ్య, అశోక్, ఆకుల నారాయణపల్లి ప్రసాద్ , నాయనపల్లి ఉపదేశి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర గ్రామీణ మహిళా ఉత్సవ్ 2025 కార్యక్రమం



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం ఆంధ్ర గ్రామీణ మహిళా ఉత్సవ్ 2025 కార్యక్రమం పురస్కరించుకొని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ద్వాక్రా ఉత్పత్తులు డిజిటల్ కామర్స్ విధానంలో ఆన్లైన్లో కొనుగోలు కార్యక్రమం పైన మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించి సెర్ప్ విధించిన లక్ష్యం పూర్తి చేయాలనీ కమ్యూనిటీ కోఆర్డినేటర్లను ఆదేశించారు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ద్వాక్రా మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను ద్వాక్రా మహిళలే కొనుగోలు చేయడం ద్వారా మార్కెటింగ్‌ను ప్రోత్సహం ఇవ్వడం, నిరుపేద మహిళల్లో జీవనోపాధి కార్యక్రమాలు పెరిగి ఆదాయ మార్గాలు పెరుగుతాయని అన్నారు. చిరు వ్యాపారాలు చేస్తున్న ద్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువులను సాధారణ ప్రజలు అధికారులు కొనుగోలు చేయడం ద్వారా మహిళలకు సహాయ సహకారాలు అందించినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి జైపాల్ హరికృష్ణ గంగరాజు గ్రామ సమైక్య అసిస్టెంట్లు మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో పరస్పర దాడులు

### - ఇద్దరికీ తీవ్ర గాయాలు - ఒకరికి స్వల్ప గాయాలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ ఎస్టి కాలనీ సర్వే నెంబర్1001లో భూ వివాదంపై ఇరు వర్గాలు పరస్పర దాడులు చేసుకున్నారు. భూమి తమదని ఒక వర్గం, తమదే నని మరొక వర్గం ఒకరిపై ఒకరు రాళ్లతో, కట్టెలతో దాడులు చేసుకున్నారు. వీరిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అవ్వగా, ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరిని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులను వివరణ కోరగా విచారిస్తున్నాం అని తెలిపారు.

## తూతూ మంత్రంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ..

### జాతీయ ఉపాధి పనులలో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు పిడి ఆదిశేషారెడ్డి




**కలసపాడు, మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులలో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పిడి ఆదిశేషారెడ్డి హెచ్చరించారు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ వేదికలో పంచాయతీల వారీగా జరిగిన పనులు వాటిల్లో జరిగిన అక్రమాలను డిఆర్పీలు చదివి వినిపించారు మండల వ్యాప్తంగా 878 పనులకు గాను ఏడు కోట్ల 27 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు ఈ పనులలో96వేల రూపాయల అక్రమాలు జరిగినట్లు వారు తెలిపారు ఈ వేదికలో 30 వేల రూపాయలు రికవరీ కొందరి నుండి కట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి ఆనంద్ ఎంపీడీవో మహబూబ్ బి ఏ పి ఓ శివశంకర్ రెడ్డి విజిలెన్స్ డిస్టిక్ ఆఫీసర్ రామలింగారెడ్డి డిఈ క్వాలిటీ కంట్రోల్ విజయభాస్కర్, ఎస్ఆర్పి కన్నారెడ్డి, డిఆర్పీలు టెక్నికల్

## చిన్న గులువలూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**చాపాడు మేజర్‌న్యూస్:** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం చాపాడు మండల పరిధిలోని చిన్న గులువలూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని ఈ.మ్యాగీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఈ. మ్యాగీ మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులు ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకొని వాళ్ళు తప్పకుండా చేయించుకోవాలని కోరారు. రైతులకు వాటర్ కారియింగ్ 2ఇంచెస్ పైపులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అలాగే ఒక రైతుకు 15వేల రూపాయల సబ్సిడీతో 72 పైపులు మాత్రమే పొందవచ్చునని తెలియజేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్బిఎన్ఎఫ్ సిబ్బంది, విఏఏ మాధవిలత మరియు రైతులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుల ఆధ్వర్యంలో వీరారెడ్డి జన్మదిన వేడుకలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి జన్మదిన వేడుకలను వైకాపా నాయకులు మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ వాటర్ ప్లాంట్ వద్ద నాయకులు మరియు కార్యకర్తల మధ్య వీరారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటు చేసినటువంటి కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు వీరారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో నిర్వహించుకోవాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాపు నాయకులు దాసరి చంద్రమౌళి రసూల్ సోఫాల వీర అంబకపల్లి నారాయణ స్వామి నాగరాజు పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** విద్యాసాగర్ ఆర్థరైటిస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కీళ్లు,ఎముకలకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం మండలంలోని స్థానిక ఎంపీపి ఎలిమెంటరీ పాఠశాలలో కడపకు చెందిన ప్రముఖ రోబోటిక్ కీళ్ళ మార్పిడి శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సి. విద్యాసాగర్ రెడ్డి కీళ్లు,ఎముకలకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత శిభిరానికి దాదాపు 150 మందికి పైగా హాజరయ్యారు. ఉచిత శిభిరానికి హాజరైన వారికీ కీళ్లు ఎముకలకు సంబంధించి పరీక్షలు చేసి అవసరమైన వారికి సంబంధించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత శిభిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సి. విద్యాసాగర్ రెడ్డి,డాక్టర్ శ్రీలక్ష్మి,హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలను "మహిళలకు డిజిటల్ భద్రత అవసరం – సోషల్ మీడియాలో గోప్యతను కాపాడటం". "ఆత్మరక్షణ ఒక ఎంపిక కాదు అవసరం" ."మహిళలకు పని ప్రదేశాల భద్రత – వేధింపులపై తగ్గింపు" "బహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రత – సవాళ్లు మరియు పరిష్కారాలు". "మహిళల భద్రతను నిర్ధారించడంలో పురుషుల పాత్ర" అనే అంశాలపైన నిర్వహించడం జరిగిందని మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు సబ్ డివిజన్ డిఎస్పి జి.రాజేంద్రప్రసాద్, అర్బన్ సీఐ హాసన్, ఎస్.ఐ. సుబ్బారావులు హాజరై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి తమ స్వాగత ఉపన్యాసంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నారని మహిళల పట్ల వివక్షత తగ్గు తూ ఉన్నదని మహిళలు ఎల్లప్పుడూ గౌరవింపబడుతున్నాంని ఆది శక్తిగా, దుర్గామాతగా, సత్యభామ, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి తదితర అనాదికాలం నుండి నేటి ఇందిరాగాంధీ, ద్రౌపది ముర్ము, నిర్మలా సీతారామన్, ఢిల్లీ ముఖ్యమంత్రి వరకు అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, అన్ని రంగాల్లో ప్రతిభ చూపెడుతుందని సోదాహరంగా వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులు మైదుకూరు సబ్ డివిజన్ డీఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళలు, తమ వ్యక్తిగత భద్రతతో పాటు, సమాజంలో జరుగుతున్న సమకాలీన అంశాల పట్ల, టెక్నాలజీ వినియోగం పట్ల తగు జాగ్రత్తతో వ్యవహరించాని, డిజిటల్ అవేర్నెస్, డ్రగ్ అవేర్నెస్, ఉమెన్ ఎంపవర్మెంట్, సోషల్ మీడియా వంటి అనేక అంశాల పట్ల అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని, ఏవైనా అనుకోని ఇబ్బందులు ఎదురైనట్లయితే తక్షణమే పోలీస్ శాఖ వారిని సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల నుంచి డిగ్రీ చదువుతున్న యువత, ఉన్నత ఆశయం కలిగి జీవితంలో ఉన్నతంగా రాణించి, తమ తల్లిదండ్రులకు కళాశాలకి, గురువులకు పేరు తీసుకురావాలని సూచించారు. వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన చంద్రిక, నాగ శృతి, మహేశ్వరిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్, వక్తృత్వ పోటీ నిర్వాహకురాలు అనురాధ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి, అయ్యవారు రెడ్డి నరసింహారావు, నవనీశ్వర్ రెడ్డి, చెన్న రాయుడు, శ్రీనివాసులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# రైతుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం

## వైభవంగా బికెఎస్ ఆవిర్భావ దినోత్సవం – రాష్ట్ర అధ్యక్షులు సహదేవరెడ్డి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** వ్యవసాయంపైఆధారపడ్డరైతులు కూలీలుఅనుబంధ రంగాల సంక్షేమంపై రాజీలేని పోరాటం చేస్తున్నామని భారతీయ కిసాన్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి సహదేవ రెడ్డి అన్నారు మంగళవారం పుణ్యక్షేత్రమైనవెల్లాలలో భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవాన్ని రైతులతో కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సహదేవ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా భారతీయ కిసాన్ సంఘ్ రైతుల కోసం 1979 మార్చి 4వ తేదీన ఆవిర్భవించింది అన్నారు ఆనాటి రాజ్యసభ సభ్యులు దత్తో పంత్ టెంగ్డే ఈ సంఘాన్ని స్థాపించారు అన్నారు అప్పటినుంచి దేశంలోని 29 రాష్ట్రాల్లో భారతీయ కిసాన్ సంఘ్ రైతుల సమస్యలు సంక్షేమ కోసం పోరాటం చేస్తుందన్నారు గ్రామాలు మండలాలు జిల్లాలు రాష్ట్రాల వారీగా విస్తరించి బికెఎస్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వ్యవసాయానికిఉచిత విద్యుత్తు అందించడంలో ఏపీలో బి కెఎస్ సాధించిన విజయమన్నారు గ్రామాల్లో రైతుల కోసం కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను పెంపొందించాలన్నారు పిండి మిల్లులు తినదగిన నూనె ఉత్పత్తి యూనిట్లు పండ్లు కూరగాయలు ప్రాసెసింగ్ పరిశ్రమలను రైతుల గ్రామీణ కుటుంబాలు నిర్వహించే విధంగా ప్రభుత్వం సహకారం అందించాలన్నారు పంట ఉత్పత్తికే పరిమితం కాకుండా మార్కెటింగ్ వ్యవస్థలో రైతులను భాగస్వామ్యం చేయాలన్నారు అంతేకాకుండా రసాయనిక ఎరువులను తగ్గించి పకృతి వ్యవసాయం వైపు రైతులు మళ్ళించే విధంగా ప్రభుత్వాలు ఎనలేని కృషి చేయాలన్నారు మునుముందు భారతీయ కిసాన్ సంఘ్ రైతుల సమస్యలు సంక్షేమం వారి అభివృద్ధి కోసం పాటుపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో బికెఎస్ జిల్లా కార్యదర్శి సుబ్బిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి సహాయ కార్యదర్శి తులసీఈశ్వర్ రెడ్డి ఎఫ్ పి ఓ డైరెక్టర్లు జనార్దన్ రెడ్డి రామసుబ్బారెడ్డి శ్రీనివాసులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

# కతోలిక క్రైస్తవ కోలాట కళాకారునికి సన్మానం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కడప మీత్రాసన మేత్రాసన వికర్ జనరల్ తలారి బాలరాజు చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం. కలసపాడు మండలంలోని హృదయ పేటగ్రామానికి చెందిన, హంస అవార్డు గ్రహీత ఎస్ భజన పుల్లయ్య అల్లుడు ,ముండ్లపాటి .ప్రసాద్ రావుకు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో వేసిన కోలాటాలకు గుర్తింపుగా లలిత, కళాభిరామ పింఛ చైర్మన్ జయన్న , ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో అవార్డు తీసుకున్నారు. ఆ సన్నివేశాన్ని పురస్కరించుకొని నాలుగో తేదీ ఈ సన్మాన గ్రహీతకు, వరికుంట్ల విచారణలో ఏర్పాటుచేసిన మహిళా సమావేశంలో గౌరవ సన్మానం ఎంత సంతోషిదాయకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో, డీన్ జాల.విజయభాస్కర్ స్వామి, బద్వేల్ విచారణ గురువులు, లక్కినేని ఆరోగ్య రాజ్ , చెన్నూరు విచారణ గురువులు గొడుగునూరి విజయరావ్, ఫాదర్ అరుణ్, వరి కుంట్ల విచారణ గురువులు ఫాదర్ జయరాజ్, మహిళలు, గ్రామ ఉపదేశు లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి పటిష్ట చర్యలు చేపట్టాలి..!!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, మేజర్‌న్యూస్ :** మత్తుపదార్థాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని విసి హాలులో జిల్లాలో మత్తు పదార్థాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై.. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి యాక్షన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల మూల సరఫరా రవాణాను అరికట్టేందుకు జిల్లాలో పటిష్టమైన నిఘా చర్యలు అవలంబించాలని తెలిపారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లను లక్ష్యంగా చేసుకుని సరఫరా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని. మాదకద్రవ్యాలు విక్రయాలు జరిగే చోట గట్టి నిఘా ఉంచాలన్నారు. మాదకద్రవ్యాల బారిన పడిన బాధితులపట్ల సున్నితంగా వ్యవహరించాలని పోలీస్ శాఖకు సూచించారు. బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు పునరావాసం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, చంద్ర మోహన్, కష్టమ్స్ శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ శివ శంకర్, పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ, విద్య, వైద్య, వ్యవసాయ, రవాణా, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, తనిఖీలో వాస్తవాల తేనె తెట్టు కదిలితే ఆవినీతి,బండారం బయట పడేనా పాత గుంతలకే సోకులు..?

## బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలి.
## సీపీఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ డిమాండ్



**కలసపాడు మేజర్‌న్యూస్:** ప్రకాశం జిల్లా బార్డర్‌లో కడప జిల్లా సరిహద్దుల్లో గల కలసపాడు మండలంలోని 13 గ్రామ పంచాయ తీలలో అనేక సంవత్సరాల కాలంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను 18వ విడత సామాజిక తనిఖీ సందర్భంగా గత పది సంవత్సరాలుగా పట్టి పట్టని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించడం వాటిల్లో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రభుత్వ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ నిధులను సమయాన్ని ఉపాధి హామీ విధి విధానాలను సొమ్ము చేసుకుని నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిని గుర్తించి వారి పై వచ్చిన అభియోగాలద్వారా జరిగిన, అవినీతి అక్రమాల గురించి సామజిక తనిఖీలో వెల్లడైన ఆధారాలతో అక్రమ పద్ధతుల్లో మళ్లించిన ఉపాధి హామీ చట్టం అమలుచేసి అవినీతి అక్రమాలకు పాల్పడిన ఉపాధి సిబ్బంది ఉద్యోగులు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదిశేషారెడ్డికి మండల సిపిఐ నాయకుడు వినతి పత్రం అందజేశారు ఉపాధి అధికారులు, గత పది సంవత్సరాలుగా అవే గుంతలు కాలువలు గత పది సంవత్సరాలుగా చేసిన ఉపాధి హామీ పనులలో నిమగ్నమై, కూలీలు రైతులు ఈ ఉపాధిహామీ పథకంలో పనిచేసిన కూలీలకు ఉపాధి హామీ చట్టం అమలుకు నోచుకోవడం లేదని కొందరు విమర్శిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు పనుల చేసేందుకు అటవీ ప్రాంతంలో పనులు చేపట్టేందుకు తెల్లవారు జామునే నిద్ర లేచి కాల కృత్యాలు తీర్చుకొని వెంటనే పని కొరకు చీకటి ఉండగానే ఉపాధి పనికి వెళ్లి పది గంటల వరకు పనిచేసుకొని తిరిగి మా ఇండ్ల కు తిరిగి రావడం జరుగుతుందని తెలిపారని, ఈ సందర్భంగా సిపిఐ కలసపాడు మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలను గ్రామాల నుండి పూర్తిగా పనిలో డొల్లతనం బహిరంగంగా కనిపిస్తూ ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల దృష్టికి వాస్తవాలు రాకపోవడం వెనుక మతలబు ఏమిటో ఈ మాయ చిత్రం ఎవరికీ అంతు పట్టడం లేదనే విమర్శలు చెక్కర్లు కొడుతున్న ప్పటికీ, ఉపాధి హామీ చట్టం అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల దృష్టికి తెలియ కుండా ఉంటుందా అనే అనుమానం ప్రజల్లో పెళ్లుబకముందే,ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని పేద ప్రజలకు అండగా ఉండేందుకు ప్రభుత్వ అధికారులు పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు.

# రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా సిబిఐటీలో సమీక్షా




**చాపాడు, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఈనెల 8న జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారని చాపాడు ట్రైనింగ్ డిఎస్పి భవాని తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని సిబిఐటి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మహిళా దినోత్సవం గురించి కళాశాల విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆధునిక యుగంలో స్త్రీ పురుషులు సమానత్వం సాధ్యం కావడం లేదని. గృహిణి లేకుండా ఇల్లు నడపడం అసాధ్యమయినప్పటికీ మహిళ తన ప్రాముఖ్యతను నిరూపించుకోవాల్సి వస్తోందన్నారు. మహిళల పోరాటం, కృషి, ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. నేటి యువత ఆధునిక ఆలోచనలతో ముందుకుసాగాలని భావిస్తోందని. తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు. అయినప్పటికీ నేటికీ ప్రపంచవ్యాప్తంగా చాలా మంది మనస్సులో పురుషాధిక్యత గురించి ఆలోచన ఇప్పటికీ ప్రబలంగా ఉందని. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఒక మహిళ తనను తాను నిరూపించుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని. భారతదేశంలో ఆడపిల్లలు బాల్య వివాహాలకు మాత్రమే కాదు కట్న కానుకలకు బలిపశువులవుతూనే ఉన్నారన్నారు. కొన్ని చోట్ల చదువుకున్న స్త్రీ కూడా తన విలువను చాటుకోవడానికి కష్టపడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ డివిజన్ కార్యాలయంలో

# ఘనంగా జాతీయ లైన్‌మెన్ దినోత్సవం


### ముఖ్యఅతిథిగా కడప జిల్లా ఎస్సీ రమణ





పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ జాతీయ లైన్ దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలోని స్థానిక విద్యుత్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం అత్యంత ఘనంగా జాతీయ లైన్మెన్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప జిల్లా విద్యుత్ కంపెనీ సంస్థ ఎస్సీ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ రమణ మాట్లాడుతూ ఇలాంటి జాతీయ లైన్మెన్ దినోత్సవం జరుపుకోవడం చాలా గర్వకారణం అని ముఖ్యంగా విద్యుత్తు సంస్థలు పనిచేసే ప్రతి ఒక్క లైను ఇన్స్పెక్టర్, లైన్మెన్ ల సేవలు అమోఘమని విద్యుత్ సంస్థకు వీరు ముఖ్య కారుకులని అలాగే విధి నిర్వహణలో ఉద్యోగస్తులతో ఎటువంటి ఇబ్బంది లేకుండా తోటి ఉద్యోగులతో కలిసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముఖ్యంగా విధి నిర్వహణలో ఎల్సీలు తీసుకున్నప్పుడు జాగ్రత్తగా ఒకటి, రెండుసార్లు పూర్తి సమాచారం అందుకున్న తర్వాతనే ఎల్సి రిటర్న్ చేయాలని విద్యుత్తులో పనిచేసే ప్రతి ఒక్క కార్మికుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగం చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టి తీసుకొని వస్తే తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం విద్యుత్ నిర్వహణలో ఉన్న విద్యుత్ ఉద్యోగులకు అత్యంత సేవల గాను పులివెందుల వెస్ట్ మరియు టౌన్ లో పనిచేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, లైన్మెన్ అంజి లకు2025 ఉత్తమ ప్రతిభ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి, ఏడిఈ గురు మోహన్ రెడ్డి, ఏడిఈ సుధాకర్ రెడ్డి, ఏడి నాగేంద్ర, ఏఈ జగదీష్ రెడ్డి,సబ్ ఇంజనీర్, లైనింగ్ ఇన్స్పెక్టర్ లైన్మెన్ ,తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నాగరాజ రెడ్డి




చెన్నూరు మేజర్ న్యూస్: చెన్నూరు మండల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండలంలోని ముండ్లపల్లి గ్రామానికి చెందిన నాగరాజ రెడ్డిని నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం కడపలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు ఆయన తెలిపారు.నాగరాజ రెడ్డి నీటి సంఘం డైరెక్టర్ గా, క్రియాశీలక సభ్యులుగా,మండల ఇంచార్జిగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి అధిష్టానం మండల అధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా నాగరాజ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలను సమీకరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తన మీద నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించిన వైయస్ షర్మిలా రెడ్డికి,జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే నాకు పార్టీలో ఈ అవకాశం కల్పించిన మాజీ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ,ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే,పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,మాణిక్యం ఠాగూర్ లకు ధన్యవాదములు తెలిపారు.అంతేకాకుండా నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## పట్టణ అభివృద్ధి నా లక్ష్యం

### సర్పంచ్ యనమల సుధాకర్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలోని మెయిన్ రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్లలో వేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికుల ద్వారా పరిశుభ్రపరచినట్లు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ తెలిపారు.. ఇరువైపులా ఉన్న షాపుల యజమానులు వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను డివైడర్లలో వేయరాదని సూచించారు.. అవి వేయడం వలన కలుషితమై అనారోగ్యాలకు దారితీస్తుందని ఆయన పేర్కొన్నారు.. చెట్లను నాటినప్పుడు చెట్ల పెరుగుదల తగ్గిపోతున్నారు.. పోరుమామిళ్ల పట్టణ అభివృద్ధి తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.. పట్టణంలో ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## మహిళలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై కొండారెడ్డి




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో "సాధికారిత గల మహిళ-సామాజిక బాధ్యతలో ప్రధాన పాత్ర" అనే అంశంపై విధ్యార్థినీలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రిన్సిపల్ డాక్టర్ డేవిడ్ రాజ్ అధ్యక్షుత వహించగా, ముఖ్య అతిథిగా పోరుమామిల్ల ఎస్సై కొండారెడ్డి పాల్గొని మహిళలు,విధ్యార్థినీలు సోషియల్ మీడియా వినియోగం పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.. సోషియల్ మీడియా అనేది రెండు వైపుల పదును గల కత్తి వంటీదని మంచితో పాటుగా, జాగ్రత్త వహించకపోతే ప్రాణాలకు కూడ ముప్పు వస్తుందని, సోషియల్ మీడియా వలన బాధితులైన వివిధ సంఘటణలు తెలియజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి.డేవిడ్ రాజ్ మాట్లాడుతూ మహిళల రక్షణకు సంబంధి%శీ%చిన చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ అధ్యక్షులు శ్రీమతి డాక్టర్ సులోచన మాట్లాడుతూ మహిళా విధ్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని,సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, సాధ్యమైన వరకు సమస్యలు రాకుండా చూసుకోవాలని ఒకవేల అనుకొకుండా వస్తే వాటిని ఏదుర్కో వడానికి సంసిద్ధులై ఉండాలని తెలిపారు. అనంతరం ఎస్సై కొండారెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల సంరక్షణ కోసమే పొలం పిలుస్తోంది

### వ్యవసాయ అధికారి శ్రీదేవి



చెన్నూరు మేజర్ న్యూస్: పొలాల సంరక్షణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని శివాలపలి రైతు సేవా కేంద్రంలో స్థానిక రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఓ మాట్లాడుతూ రైతులు పంటలు వేసుకుని మొదలు పంట నూర్పులు చేసేంతవరకు ఎప్పటి కప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొంటె అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం వారంలో ప్రతి మంగళ, బుధవారాలలో ప్రతి గ్రామంలో పొలాలను సందర్శించి రైతులకు యజమాన్య పద్ధతుల గురించి వివరిస్తా మన్నారు. అనంతరం సమీపంలో రైతులు సాగుచేస్తున్న నువ్వు పంటను క్షేత్ర సందర్శనతో పరిశీలించి నువ్వులో చేపట్టాల్సిన సస్య రక్షణ గురించి వివరిం చారు. నువ్వు పంటలో వచ్చే తెగుళ్లపై రైతులు అవగాహనా కలిగివుండా లన్నారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్ రాయల్, రైతులు ఉన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుల గురుకుల విద్యాలయం నందు 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి మరియు ఇంటర్ ఫస్టియర్ చేరుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.ఉమా మహేశ్వర్ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలోని అంబేద్కర్ గురుకులం నందు ఐదో తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందుటకు ఆసక్తిగా ఉన్న విద్యార్థులు దరఖాస్తును ఆన్లైన్ ద్వారా మార్చి ఆరవ తేదీ లోపు నమోదు చేసుకోవాలని వారు సూచించారు ఏప్రిల్ ఆరో తేదీ ఉదయం ఐదో తరగతికి మధ్యాహ్నం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వారు వివరించారు పూర్తి వివరాలకు 8309399642 నెంబర్ ను సంప్రదించగలరని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు వాసిరెడ్డి మూర్తి ,బొల్లు రామ్మోహన్ ,గురురత్నం ప్రవీణ్ అశోక్ కుమార్ ఉపేంద్ర సత్యం తదితరులు పాల్గొన్నారు

## ఇప్పట్ల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని ఇప్పట్ల సమీపాన ఉన్న గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల (సంస్థ ఏ పి స్ రెస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 190 "డా.బీ.ఆర్. అంబేద్కర్ గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి మరియు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ (ఇంగ్లీష్ మీడియం) లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ గురుకుల విద్యాలయాలు ప్రత్యేకంగా పేద, నిరుపేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం. వీటిలో విద్యార్థులు, సెల్‌ఫోన్ సంస్కృతి నుండి దూరంగా, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, మంచి ఆరోగ్యం, మంచి జీవన శైలి నేర్చుకోవచ్చు. ఈ అవకాశాన్ని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు తెలియజేయండి. తల్లిదండ్రులకు ఈ విషయాన్ని అవగాహన కల్పించి, వారికి ప్రోత్సాహం ఇవ్వండి. ఇతర వివరాలకు, మీ దగ్గరలోని డా. బి. ఆర్.అంబేద్కర్ గురుకులాల్లో సంప్రదించండి.

## శంఖవరం స్కూల్ కాంప్లెక్స్ ఎంపికలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం తగదు



కలసపాడు మేజర్ న్యూస్ మండలంలో శంఖరం హైస్కూల్, కలసపాడు హై స్కూల్ రామాపురం హైస్కూల్ కలసపాడు బాలికోనత పాఠశాల పాఠశాలలో పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాలలో నుండి సమావేశాలకు . సూచించిన అన్ని వసతులతో పాటు, ఐదు ఎకరాల విస్తీర్ణం ఉన్న ఉన్నత పాఠశాలను ఎన్నుకోవాలి కానీ మన మండల విద్యా శాఖ అధికారులు విస్మరించి ఏకపక్షంగా శంఖవరం ఉన్నత పాఠశాలను కలసపాడు లో విలీనం చేశారు ఉపాధ్యాయ సంఘ నాయకులను గాని ప్రజా ప్రతినిధులను గాని స్కూల్ కమిటీ చైర్మన్గాని మీటింగ్ పెట్టి చేయకుండా ఏకపక్షంగా చేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరీ బాల జోజి, భూతపాటి ప్రభాకర్ , అపస్ సంఘ నాయకులు. ఫీ శిలా రెడ్డి, ఏపీటీఎఫ్257 నాయకులు కల్లూరు కృష్ణారెడ్డి, ఏ వెంకట సుబ్బయ్యలు, ఏపీటీఎఫ్ 1938 నాయకులు షేక్ కాశీం వల్లి, ఎస్‌టియు నాయకులు, డీ.నారాయణరెడ్డి, శోభారాణి టీచర్ పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## ఎంపీడీవో ముకుంద రెడ్డి



ముద్దనూరు మేజర్ న్యూస్: ఆరోగ్యమే మహాభాగ్యమని ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి పేర్కొన్నారు. ముద్దనూరు మండల ప్రజా పరిషత్ సభ భవనంలో ముద్దనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముకుంద రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్య మని, మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలపడం జరిగింది. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండడం సంతోషంగా ఉండ డం ఎంతో అవసరం అన్నారు. అనంతరం మహిళల ఆరోగ్యం- ఆహారం పై అవగాహనను సిడిపిఓ కల్పించారు. ఈ సందర్భంగా చిరుధాన్యా లతో తయారు చేసిన వంటల స్టాల్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం, సూపర్వైజర్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నట్లు సిడిపివో వివరించారు.

# హెూలీ పేరుతో డబ్బుల వసూళ్లు ఆపండి

## ఏఐబిఎస్ఎస్ కడప జిల్లా అధ్యక్షులు రామావత్ జగన్ రాథోడ్




కడప మేజర్ న్యూస్ హెూలీ పేరుతో డబ్బులు వసూలు చేసే కార్యక్రమం ఆపండని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఏ ఐ బి ఎస్ ఎస్ కడప జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ రాథోడ్ తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 14 వ తేదీనాడు హెూలీ పండుగ రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటాం కాబట్టి అందులో భాగంగా గిరిజన ప్రాంతల్లో సాంప్రదాయంతో తండాల్లో హెూలీ పండుగా రంగుల సవ్వడిళ్ళతో సంతోషంగా పండుగ కనువిందుగా జరుపుకుంటాం కాబట్టి బంజారాల స్త్రీలు, పల్లెల్లో పట్టణాల్లో రోడ్డుపైకి టవాళ్లు లాగి డబ్బులు తీసుకుంటే సాంప్రదాయం కాదు, దయచేసి గిరిజన సంప్రదాయం కాపాడాలని వారు కోరారు. ఒకనాడు రాజ్యాంగం పాలించి ఆత్మ అభిమానం తో బతికాము భారతదేశాన్ని కాపాడిన సుర వీరుల బంజారా కష్ట జీవుల కొనసాగుతూ ఆత్మ అభిమానాన్ని కాపాడుకోవాలని కోరుకుంటున్నాము, అదే విధానంగా కొనసాగిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో బుక్కే. వినీతేజ్ నాయక్, మూడే. ప్రేమ్ నాయక్, బుక్కే పవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అన్నదానం




కడప మేజర్ న్యూస్ నూకన బోయిన గంగన్న యాదవ్ (డాక్యుమెంట్ రైటర్) 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం నగరంలోని జెడ్పీ కాంపౌండ్‌లో గల ప్రేమాలయ వసతి గృహంలో వృద్ధులకు అల్పార కార్యక్రమాన్ని, కీ.శే.నూకన బోయిన గంగన్న యాదవ్ (డాక్యుమెంట్ రైటర్) కుమారుడు డాక్యు మెంట్ రైటర్ నూకన బోయిన శివయాదవ్ సతీమణి నూకన బోయిన మహేశ్వరి కుమార్తె షహస్త్ర యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం అల్పాహార విందు ఏర్పాటు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివయాదవ్ మాట్లాడుతూ తన తండ్రి డాక్యుమెంట్ రైటర్ కీ.శే.గంగన్న యాదవ్ పేరుపై గత 15 సంవత్సరాలుగా ఉపయోగ పడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవైతిగా వస్తుందని భవిష్య త్తులో కూడా తన తండ్రి పేరున పేదలకు ఉపయోగపడే సామాజిక సేవ కార్య క్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో భరత్‌యాదవ్, చరణ్ యాదవ్, ఆనంద్ బాబు, శంకర్‌రెడ్డి మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శంకరా పురం నాగం రమణారెడ్డి తిరుమల శెట్టి రఘురాం. వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చేతిరాత పోటీల్లో మహాత్మా గాంధీ విద్యార్థుల ప్రతిభ



లింగాల మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ ఎం.డి. మీరాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి జరిగిన రాష్ట్రస్థాయి చేతిరాత పోటీల్లో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం వెలిదండ్ల గ్రామంలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినీ, విద్యార్థులు సృజన్ రెడ్డి, గోకుల్ సాయి రెడ్డి, జస్మిత, యస్వంత్, నిఖిలలు రాష్ట్ర స్థాయి చేతరాత పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనపరచి హ్యాండ్ రైటింగ్ మెరిట్ సర్టిఫికెట్స్‌లను అందుకున్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిన్న హరికుమార్ మరియు చేతిరాత నిపుణులు మల్లేశ్వర రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు.అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యా ర్థులు పాల్గొన్నారు విజేతల నిలచిన అభినందనలు తెలియజేశారు.

# ఉత్తమ లైన్ మెన్‌గా ప్రశంసా పత్రం అందుకున్న రాజా



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ జాతీయ లైన్‌మెన్ దినోత్సవం సంద ర్భంగా పోరుమామిళ్ల పట్టణంలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న శ్రీహరి సుబ్బ రాజాకు మంగళవారం ఉత్తమ లైన్‌మెన్‌గా ప్రశంసాపత్రం అందజేశారు. విధి నిర్వహణలో వినియోగదారులకు అందిస్తున్న సేవలు, ట్రాన్స్ఫార్మర్లు మరియు లైన్లు నిర్వహణ చేయుట, తోటి ఉద్యోగస్తులతో సత్ప్రవర్తనగా మెలగ డం, జవాబు దారి తనంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసినం దుకు గుర్తించి డివిజన్ స్థాయిలో ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. ప్రశం సా పత్రం అందుకున్న రాజాకు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశాలకు వేతనాలు పెంచాలి ... ఉద్యోగ భద్రత కల్పించాలి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్



కడప మేజర్ న్యూస్ కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఏపీ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో జరుగుతున్న ఆశాడే సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలపై గత ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందం చేసుకున్న ఒప్పంద కాపీలను ఏడాది అయినప్పటికీ జీవోలను విడుదల చేయ లేదని తెలిపారు. ఆశా కార్యకర్తలు పని ఒత్తిడితో అనారోగ్యం పాలవుతున్నప్పటికీ సెలవులు ఇవ్వడం లేదని తక్షణం సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు టి ఏ, డి ఏ లు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, వితంతు పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు, ఇల్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జి ఎన్ఎం చేసిన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం గా పదవోన్నత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 7వ తేదీన ఏఎన్ఎం, జిఎన్ఎమ్ పూర్తి చేసిన ఆశా కార్యకర్తలు మంగళగిరిలోని కమిషనర్ కార్యాలయం వద్ద ఏఎన్ఎం నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏఎన్ఎం ఉద్యోగాలలో ఆశా కార్యకర్తలకు వయోపరిమితితో సంబంధం లేకుండా పదోన్నతి కల్పించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వం తక్షణం ఏఎన్ఎం నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 7న జరుగుతున్న ధర్నా కార్యక్రమం నకు జిల్లాలో ఉన్న ఏఎన్ఎం జిఎన్ఎం పూర్తి చేసిన ఆశా కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా ఆశా యూనియన్ నగర నాయకులు నిర్మల ప్రియదర్శిని, జమాల్ బి, వెంకటరత్నమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై కలెక్టర్‌తో చర్చించిన టిఎన్ఎస్ఎఫ్ నేతలు



కడప మేజర్‌న్యూస్ కడప జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ని కలిసి పరిష్కరించాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ కోరారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక విధాలుగా నిధులను మంజూరు చేస్తుందన్నారు. వాటిని శరవేగంగా ఖర్చు పెట్టడం వలన విద్యార్థులకు మేలు చేకూరుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో, పోలిటెక్నిక్, జూనియర్, డిగ్రీ కాలేజీలల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు కావాల్సిన నిధులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లలో మౌలిక వసతులకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఇంటర్, పదవతరగతి పరీక్షలల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా బస్సు సౌకర్యం, తాగు నీరు కల్పించే విధింగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యార్థులు చదువులపై ఒత్తిడికి గురికాకుండా పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు నిత్యం పర్యవేక్షణ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బిల్లా నవీన్, భరత్, అమృత్, ఆసిఫ్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు..రభుత్వ పాఠశాలల్లో, పోలిటెక్నిక్, జూనియర్, డిగ్రీ కాలేజీలల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు కావాల్సిన నిధులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లలో మౌలిక వసతులకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఇంటర్, పదవతరగతి పరీక్షలల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా బస్సు సౌకర్యం, తాగునీరు కల్పించే విధిగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యార్థులు చదువులపై ఒత్తిడికి గురికాకుండా పాఠశాలల, కళా శాలల యాజమాన్యాలు నిత్యం పర్యవేక్షణ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బిల్లా నవీన్, భరత్, అమృత్, ఆసిఫ్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు..

# దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోడీకి వెన్నుదన్నుగా నిలబడాలి

## జాతీయ రహదారి పనులను పరిశీలించిన బిజెపి నాయకులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మైదుకూరు నుండి సింగరాయకొండ 167బి వరకు జరుగుతున్న జాతీయ రహదారి పనులను మంగళవారం బిజెపి నాయకులు పరిశీలించారు. అనంతరం బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారోజు రమణాచారి మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారి పనులు శరవేయంగా జరుగుతున్నాయి. ఈ రహదారి అమలులోకి వస్తే ప్రయాణ భారం,ప్రయాణ దూరం చాలా తగ్గుతుందన్నారు. ఆనాడు వాజ్ పేయి ప్రధానమంత్రిగా ఉండగా స్వర్ణ చతుర్భుజి అనే పేరుతో నాలుగు వరుసల రహదారులు మొదలుపెట్టారనీ దానికి కొనసాగింపుగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాలుగు వరసలు,ఆరు వరుసల రహదారులు దేశం నలుమూలల విస్తరింప చేస్తున్నారు. దీనివల్ల రవాణా వ్యవస్థ మెరుగుపడి దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర మాట్లాడుతూ, ఈ రహదారి పూర్తయితే ఈ ప్రాంతంలోని గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయి అలాగే ఇక్కడ పండించిన పంటలు దేశంలో ఎక్కడికైనా రవాణా చేయవచ్చు భూములు ధరలు పెరుగుతాయి ఇలాంటి ప్రయోజనాలు చేకూరుస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీకి, నరేంద్ర మోడీ కి మనమంతా వెన్నుదన్నుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ పందరి, మండల నాయకులు వంకదారి జయరాం, పి బ్రహ్మయ్య, డి శ్రీనివాసులరెడ్డి, డి మోహన్ రెడ్డి, కందుకూరి చెన్నయ్య, పాల్గొన్నారు.

# మాల మహానాడు 4 మండలాల కమిటీ ఎన్నిక



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కడప జిల్లా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మహిళా అధ్యక్షురాలు మంచ నాగ మల్లేశ్వరి ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో మంగళవారం కడప జిల్లాలో మాల మహానాడు ను బలోపేతం చేయడానికి పోరుమామిళ్ల లోని అంబేద్కర్ భవన్ లో నాలుగు మండలాల నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది.కుల, మత, వర్గ, వర్ణ కంటే వ్యక్తి శక్తి సామర్థ్యాలే గొప్పవి. రాజ్యాధికారమే లక్ష్యంగా అంబేద్కర్ లక్ష్యసాధన కోసం మేముకృషి చేస్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు జే కిరణ్, ఉపాధ్యక్షుడు మహేష్, కార్యదర్శి బాబు, వికలాంగుల అధ్యక్షుడు చిన్న, బి కోడూరు మండల అధ్యక్షులు.విజయరావు, ఉపాధ్యక్షులు ఎలీషా, కాశినాయన మండలం అధ్యక్షులు విజయ్,కలసపాడు మండలం అధ్యక్షుడు రాజా, ఉపాధ్యక్షులు జాన్ బాబు, బద్వేల్ డివిజన్ జాయింట్ సెక్రెటరీ రాఘవేంద్ర, జిల్లా మాల మహానాడు యువజన అధ్యక్షులు రాజేష్. బద్వేల్ గౌరవ అధ్యక్షులు చెంద్రాయుడు. టిడిపి ఎస్సీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బండి ఓబులేసు, వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కె బాబు. మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షులు వి.రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాల మహాసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్, కే.రాబర్ట్, రాజు, బి.సురేష్. శంకరయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఇమ్రాన్ ఆత్మహత్యాయత్నం..




కడప మేజర్ న్యూస్ కడపకు చెందిన టీడీపీ మద్దతుదారుడు ఇమ్రాన్ ఆత్మహత్యాయత్నానికి కారణమైన తాలూకా సీఐ వెంకటేశ్వర్లపై తగిన చర్యలు చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని టిడిపి నాయకులు రామంజుల రెడ్డి కోరారు.కడప నగరం అక్కాయపల్లె డీఎంహెచ్ఓ ఆఫీసు వద్ద నివాసముంటున్న టీడీపీకి చెందిన ఇమ్రాన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి రిమ్స్ ఆస్పత్రిలో వైద్య సేవలు అందుతున్నాడు. మంగళవారం ఈ విషయంగా బాధితుడి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు మాట్లాడుతూ తాను కొనుగోలు చేసిన ఇంటి విషయంగా ఇమ్రాన్‌ను తాలూకా సీఐ వెంకటేశ్వర్లు నానా దుర్భాషలాడుతూ కుల, మతం పేరుతో దూషిస్తూ అవమానించారన్నారు. దీంతో ఇమ్రాన్ తనకు జరిగిన అవమానానికి వాస్మోల్ సేవించగా రిమ్స్ ఆస్పత్రికి తరలించామన్నారు. ఒక సివిల్ పంచాయతీ చేసే అధికారం సీఐ వెంకటేశ్వర్లకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. గతంలో టుటౌన్ పరిధిలో ఈ విషయంగా సీఐ నాగార్జున పరిశీలించి ఇమ్రాన్‌ది ఎలాంటి తప్పు లేదని కేసును క్లోజ్ చేశారన్నారు. ఆ కేసును తిరిగి తాలూకా పోలీసుస్టేషన్‌లో పెట్టి మానసికంగా హింసిస్తున్నారన్నారు. ఈ విషయంగా కడప ఎమ్మెల్యే ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలన్నారు. సీఐ వెంకటేశ్వర్ల తీరుపై కడప డీఎస్పీ, జిల్లా ఎస్పీ విచారించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనార్ధన్ రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు స్వర్ణలత, నిర్మల, దేవి తదితరులు పాల్గొన్నారు..

# బహిరంగ విచారణకు సంసిద్ధం


## జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కేవీ రావు



కడప మేజర్ న్యూస్ సైనిక పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు "జెడ్ ఫిలిప్స్" సవాల్ ను స్వీకరిస్తూ బహిరంగ విచారణకు సంసిద్ధమని జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు జిల్లా మాజీ సైనిక బోర్డు మెంబర్ కెవిరావు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ నా వ్యక్తిగత ప్రతిష్ట ను భంగం కలిగించే విధంగా నాపై వచ్చిన చెప్పడానికి వీలు లేనటువంటి విధంగా ఆరోపణలను నిందించడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. మీరు చేసిన తప్పుడు పనులను కప్పి కప్పిపుచ్చుకునేందుకె నా పైన నిందారోపణలు వేయడం జరిగిందని, నిజంగా మీరు న్యాయబద్ధంగా ఉంటే సైనిక సంక్షేమ భవన్‌లాంటి చిన్న ప్రాంతంలో కాకుండా బహిరంగంగా కలెక్టర్ కార్యాలయం ముందు అయినా, కడప కళాక్షేత్రంలోనైనా లేదా పత్రిక విలేకరుల సమక్షం లో వైయస్సార్ ప్రెస్ క్లబ్ నందైనా, ఐఎంఏ హాల్ నందైనా, కడప నగర పుర ప్రముఖులు, ప్రజా సంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పోలీసు వారి సమక్షంలో, రెవెన్యూ అధికారుల సమక్షంలో, ప్రముఖ పారి శ్రామిక వేత్తలు, న్యాయవాదులు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి, నీ సంఘం యొక్క తొమ్మిది మంది సభ్యులతో మీరు ఇచ్చిన నిరాధారమైన ఆరోపణ లకు, అభియోగాలకు ప్రతిగా ఎలాంటి చర్చకైనా నేను సిద్ధంగా ఉన్నాను అని తెలియపరుస్తున్నాను. మీరు నా పైన వేసిన నిరూపణలకు "దొడ్డిదారి కాకుండా సింహపు దారి"లో సమాధానం చెప్పడానికి తగిన ఆధారాలతో ఎప్పుడైనా పది రోజుల ముందుగా బహిరంగ స్థలాన్ని నిర్ణ యించి తెలియపరచాలని బహిరంగ సవాల్ విసురుతున్నాను అని ఆయన తెలిపారు..

# రైతులు జాగ్రత్తలను పాటించాలి

## వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి




ముద్దనూరు మేజర్ న్యూస్: వ్యవసాయం చేసే రైతులు తగిన దిగుబడు లను సాధించేందుకు వ్యవసాయంలో జాగ్రత్తలను పాటించాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ముద్దనూరు మండలంలోని బడుగువారిపల్లె,అరవేటిపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయానికి సంబంధించిన అనేక విషయాల పైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కంది పంట సాగు చేసిన రైతులు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు కందులను అమ్ముకోవాలి అన్నారు. ఇందుకు ముందుగా రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. ప్రకృతి వ్యవసాయము గురించి రైతులకు వివరించి ,ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి అన్నారు. ద్రవ జీవామృతం తయారు చేసే విధానం గురించి, పని చేసే విధానం గురించి వివరించడం జరిగిందన్నారు. అలాగే తదుపరి అరవేటిపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి సాగు చేసే అలసంద పంట పొలాన్ని పరిశీలించి రసం పీల్చే పురుగుల ఉధృతి నుండి పంట ను కాపాడుకోవడం కోసం పసుపు రంగు జిగురు అట్టలు, మరియు బ్లూ రంగు అట్టలను పొలంలో అమర్చే విధానం గురించి తెలిపి,పని చేసే విధానం గురించి వివరించడం జరిగిందన్నారు. గ్రామంలో రభి లో సాగు చేసుకున్న ప్రతి రైతు పంట నమోదు అనంతరం ఈకేవైసి పూర్తి చేయించుకోవాలి అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం లబ్ది పొందాలి అంటే ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి అన్నారు. అలాగే రైతు రిజిస్ట్రేషన్ కానీ రైతులు వెంటనే ఆర్ యస్ కె సిబ్బందిని సంప్రదించి రైతు రిజిస్ట్రీ కూడా పూర్తి చేసుకోవాలి అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు, ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొనడం జరిగిందని వ్యవసాయ అధికారి వివరించారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

## -ఎస్‌టియు రాష్ట్ర నాయకులు


పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఎన్నికల సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా తాత్సారం చేయడం తగదని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం పేర్కొన్నారు. పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి, సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై పది నెలలు కావస్తున్నా ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను ఒక్కటంటే ఒక్కటి పరిష్కరించక పోవడం అన్యాయమన్నారు. డిఎలు,బకాయిల చెల్లింపు,మధ్యంతరభృతి, పీఆర్సీ,సిపియస్ రద్దు తదితర అంశాలపై ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అటకెక్కించడం సమంజసం కాదన్నారు.. పన్నెండవ పీఆర్సీ గడువు దాటి పది నెలలు కావస్తున్నా కమీషన్ కూడా నియమించకపోవడం, మధ్యంతర భృతి ప్రకటించకపోవడం సరికాదన్నారు. వెంటనే పీఆర్సీ కమీషన్ ను నియమాంచి ముప్పై శాతం ఐఆర్ ను ప్రకటించాలని, పెండింగ్ లోన్లు,చెల్లింపులు,డిఎ పీఆర్సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెలాఖరు నుండి ఉద్యమ




కార్యాచరణ చేపట్టక తప్పదన్నారు. పాఠశాలల పునర్వ్యవస్థీకరణలోని లోపాలను సరిచేసి,ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేదిశగా చర్యలు చేపట్టాలని సంఘాలు, ఉపాధ్యాయులు నెత్తీనోరు కొట్టుకుంటుంటే ఉన్నతాధికారులు ఏమాత్రం లెక్కచేయకుండా వారి ధోరణిలోనే చర్యలు చేపట్టడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, జిల్లాకార్యవర్గసభ్యులు శేఖర్ బాబు, పుల్లారెడ్డి, గురయ్య, వెంకటరామయ్య, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు,సీనియర్ నాయకులు వాకా చంద్రశేఖర్, బి.సుబ్బారెడ్డి, కె.శ్రీనివాసులు,మూల రామక్రిష్ణారెడ్డి, నారాయణరెడ్డి, మండలశాఖల బాధ్యులు పుల్లయ్య,వెంకటరెడ్డి,వి.వి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను నిలిపేయాలి

## రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన హిందూ ఐక్యవేదిక





చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు ట్రంకు రోడ్డులోని ఖిల్లా మసీదు ఆవరణంలో జరుగుతున్న అక్రమ కట్టడాలను వెంటనే నిలిపేయాలంటూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అధికారులను డిమాండ్ చేశారు.మంగళవారం హిందూ ఐక్యవేదిక పిలుపు మేరకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న పార్కులో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సమావేశంలో వారు మసీదు అక్రమ కట్టడాల వల్ల జనజీవనానికి, హిందూ ఆలయాల వేడుకలు, ఊరేగింపులకు కలిగే ఇబ్బందుల గురించి సమావేశంలో చర్చించారు. అనంతరం వారు అక్కడి నుంచి రెవెన్యూ కార్యాలయం వద్దకు వెళ్లి మసీదు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన చెప్పటారు. మసీదు అక్రమ కట్టడాల వల్ల ప్రధాన రహదారిలో ట్రాఫిక్ తరచూ అంతరాయం కలుగుతుంటాయని. అంతేకాకుండా మసీదు తూర్పు భాగంలోని ఉత్తర దిక్కున నిర్మిస్తున్న కట్టడాల వల్ల హిందూ దేవత మూర్తుల గ్రామోత్సవాలకు ఆటంకాలు ఎదురవుతాయని, హిందూ ఆలయాల స్థలాలు అన్యక్రాంతం అయ్యాయని వీటిని వెంటనే రెవెన్యూ అధికారులు కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. మసీదు ఆవరణంలో వాణిజ్య అవసరాల కోసం అక్రమ కట్టడాలు నిర్మించడం సబబు కాదన్నారు. గ్రామపంచాయతీ అనుమతులు లేవంటూ కట్టడాలు ఆపాలని పంచాయితీ అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ మసీదు కమిటీ సభ్యులు వాటిని తీసుకోకుండా తిరస్కరించి అక్రమ కట్టడాలు సాగిస్తున్నారన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సరస్వతికి అందజేశారు. సమస్యలు విన్న తహసీల్దార్ ఆర్డీఓ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో వెంటనే ఆర్డీఓ, డిఎస్పీలు వచ్చి మసీదును పరిశీలించి తహసీల్దార్ కార్యాలయంలో ఇరువర్గాల వారిని పిలిచి సమస్యలు విని సమస్యపై ఇరువురితో చర్చించారు. ఆర్డీఓ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో ఇరువర్గాల వారిని ఐదుమంది సభ్యులతో పాటు గ్రామ పెద్దలను కలెక్టర్ వారి వద్దకు తీసుకురమ్మన్నారు. కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, డిటీసి డిఎస్పి అబ్దుల్‌కరీం ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు భద్రత ఏర్పాటు చేశారు.

# నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేసిన ఎమ్మార్వో ఉదయ భాస్కర్



గోపవరం మేజర్ న్యూస్ భాకరాపేట వద్దనున్న సిపిఐ కాలనీ వాసులు 12 రోజులుగా ఇంటి పట్టాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న సందర్భంగా మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర గారి సమక్షంలో బద్వేలు తాసిల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి ఈ ప్రాంతంలోనే పట్టాలు మంజూరు చేస్తామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది దీక్షలో కూర్చున్న వారికి ఎమ్మార్వో గారు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గాలిచంద్ర మాట్లాడుతూ పేదలు ఎక్కడైతే గుడిసెలు వేసుకున్నారో అదే ప్రాంతంలో పట్టాలు ఇస్తామని ఎమ్మార్వో గారు హామీ ఇవ్వడం శు భ పరిణామం అని అదేవిధంగా చుట్టుపక్కల అక్రమనకు గురైన ప్రభుత్వ భూములను కూడా స్వాధీన పలుచుకోవాలని నేను పక్షంలో దశలవారు ఉద్యమాలతో తప్పదని ఆయన తెలుపుగా తప్పకుండా కబ్జాకు గురైన ప్రభుత్వం భూములను స్వాధీనం పరుచుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ జిల్లా సమితి సభ్యులు పడగ వెంకటరమణ బద్వేల్ రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్ నాయకుల సుబ్బారెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# 6లోపు ఈ పంట నమోదు ఈ కేవైసీ చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి




కమలాపురం మేజర్ న్యూస్ ఈ పంట నమోదు ఈ కేవైసీ కొరకు మార్చి 6 వరకు అవకాశం ఉందని కావున ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని దాదిరెడ్డిపల్లి వంకమాడ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రైతును ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఈ పంట నమోదు ఈ కేవైసీ చేయించుకునేందుకు ఆరో తేదీ వరకు గడువు ఉందని ఆ లోపల ప్రతి రైతు తమ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు ఈ పంట నమోదు వివరాలు అనగా సోషల్ ఆడిట్ కొరకు ప్రతి రైతు సేవా కేంద్రంలో 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉంచబడుతుందని కావున ప్రతి రైతు వారి పేర్లను మరియు వారి పంట వివరాలను సరిచూసుకోవాలని రైతులకు తెలిపారు. పంట వివరాల సవరణ కొరకు గ్రీవెన్స్లు మార్చి 13వ తేదీ నుండి 18 వరకు తీసుకోబడతాయని తెలియజేశారు. యాంత్రీకరణ పథకం కింద సబ్సిడీ క్రింద పనిముట్లు కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 7వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలియజేశారు. వాటర్ క్యారీయింగ్ పైప్స్ కొరకు దరఖాస్తులు రైతు సేవా కేంద్రంలో చేసుకోవచ్చని తెలియజేశారు. ఆ గ్రామాలలో క్షేత్రస్థాయిలో కొర్ర, మినుము, వేరుశెనగ పంటలను పరిశీలించమన్నారు . వేరుసెనగలో సూక్ష్మధాతు మిశ్రమ ఎరువులైన ఫార్ములా 4 లేదా గ్రోత్ లేదా మ్యాథ్స్ ఎకరాకు ఒక కిలోమిశ్రమాన్ని పంటవేసిన 30 నుంచి 40 మరియు 60 నుంచి 70 రోజులకు పిచికారీ చేసుకుంటే సూక్ష్మధాతు లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. వేరుశనగ పంట విత్తిన 40 నుండి 50 రోజుల మధ్య ఎకరానికి 200 కిలోల జిప్సం పొలంలో చల్లుకోవాలని దీని ద్వారా గింజ పరిమాణము మరియు నూనె శాతం పెరుగుతుందని తెలియజేశారు. ఆకుమచ్చ తెగులు గుర్తించిన వెంటనే ఒక ఎకరానికి 400 గ్రాముల మాన్కోజబ్ మరియు 200 గ్రాముల కార్బెండిజం లేదా హెక్షా కేనజోల్ 5% 400 మిల్లీలీటర్లు 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలనారు . కాండం కుళ్ళు తెగులు నివారణకు ఒక ఎకరానికి 200% 25.9% ఈసీ లేదా హెక్సాకెనజోల్ 5% ఎస్సీ, 400 మిల్లీలీటర్ల మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. సాగునీటి వసతి ఉన్న వేరుసెనగ రైతులు గింజ నాణ్యత మరియు అధిక దిగుబడి కొరకు ఎకరానికి రెండు కిలోలు నుండి మూడు కిలోలు 19:19:19 ద్రావణాన్ని 70 నుండి 80 రోజులకు మరియు తరువాత పది రోజులకు 13:0:45ని పిచికారి చేసుకుంటే మంచిది కూడా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు కే బాబు రైతులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తల సమావేశం



ముద్దనూరు మేజర్ న్యూస్: పోషకాలు కలిగిన ఆహారం శరీరానికి ఎంతో అవసరం అని పోషకాహార ఆవశ్యకతను ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్ ఇక్కడి ఆశా కార్యకర్తల సమావేశంలో ఆశా కార్యకర్త లకు తెలిపారని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ శ్రీకాంత్ అధ్యక్షతన ఆశాకార్యకర్త ల సమావేశం జరిగిందని, ఈ కార్యక్రమం ఆశా నోడల్ ఆఫీసర్ శోభా కుమారి నిర్వహించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో వివాహ వయస్సు,పోషకాలు కల్గిన ఆహారం, కిషోర బాలికలకు పోషకాలు కల్గిన ఆహార ప్రాముఖ్యత, విద్య మొదలైన విషయాలపై వివరించడం జరిగిందన్నారు. వివాహం సరియైన వయస్సులోనే చేయాలని, కుటుంబ విలువలు మొదలైన విషయాలు పై డాక్టర్ శ్రీకాంత్ ఇక్కడ ఆశా కార్యకర్తలకు తెలియజేయడం జరిగిందన్నారు వివాహం స్త్రీలకు 21 సంవత్సరాలు, పురుషులకు 25సంవత్సరాలు నిండినపుడే వివాహం చేయాలని తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు రామారావు, వైద్య సిబ్బంది, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

# ఏపీఎన్జీజి వో అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు ప్రారంభం

కడప సిటీ మేజర్ న్యూస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప జియోన్ కళాశాల క్రీడా ప్రాంగణంలో మహిళా ఉద్యోగుల ఆటల పోటీలు ప్రారంభించిన జిల్లా యన్ జి వో మహిళా విభాగం. ఆటల పోటీలు ను లిజిల్లా యన్ జి వో అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్,జిల్లా కార్యదర్శి డి. రవికుమార్,జియన్ ప్రిన్సిపాల్ రోడా మెర్సీ,యమ్ పిడి, తరుణ్లి లినగేష్లి,ఆధ్వర్యంలో ఆటలు పోటీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు పోటీలు మహిళలకు నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు మహిళలు ప్రతిరోజు ఉద్యోగరీత్యా విధులలో భాగస్వాములు రోజువారి పని శ్రమను మరిచిపోయే విధంగా ఆటల పోటీలు పాల్గొనడం ద్వారా శారీరక శ్రమ ఆనందం ఉత్సాహం ఈ ఆటల పోటీలు ఉంటాయని వారన్నారు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు నిర్మల జోతి, ఉమేన్ వింగ్ ఛైర్మెన్ శ్యా%శీ%తమ్మ కన్వినర్ భారతి ఆధ్వర్యంలో ఈరోజు మహిళలు ఈ క్రింది ఆటలు లిటెన్ని క్యాట్, లెమన్ అండ్ స్పూన్, త్రో బాల్, కబడ్డీ, వాలి బాల్ ,లి పోటీలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో మహిళా విభాగం నాయకులు..కృష్ణ కుమారి, ,జానకి,పద్మజ,లక్ష్మి,ప్రమీల జోతి,ఏ కె పద్మ, అరుణమ్మ, గాయిత్రి, చందన, సంగీత, స్వర్ణలత,రోజా, పద్మ, ప్రసన లత యన్ గౌరీ, %ఎ%. శ్రేదేవి, బి శాంతి, మల్లేశ్వరి,యన్ జి వో నాయకులు లినిత్యపూజయ్య,శ్రీనివాసులు,రాజశేఖర్ ,సిటీ అధ్యక్షులు చిన్నయ్య,సైలేశ్వర్ రెడ్డి, నాగార్జున, పద్మనాభం, విజయ్,, మహిళా ఉద్యోగుల పాలొగొన్నారులి.

